## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 30

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**23 జులై 2020, 01 జుల్ హజ్ 1441, హి.ఖ 23 వఫా 1399, హి.శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یُرِیْدُ اللّٰہُ لِیُبَیِّنَ لَکُمْ وَیَھْدِیَکُمْ سُنَنَ الَّذِیْنَ مِنْ قَبْلِکُمْ وَیَتُوْبَ عَلَیْکُمْ ؕ وَاللّٰہُ عَلِیْمٌ حَکِیْمٌ ○

“ మీ కంటే పూర్వము ఉన్నవారి పద్ధతులను మీకు స్పష్టముగా తెలియజేసి మార్గదర్శనము చేయవలయునని, మీపై దయా దృష్టిని ప్రసరించ వలెయునని అల్లాహ్ కోరుచున్నాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేకవంతుడు. (నిసా: 27)

**దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసున్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపధను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూస్తూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్ధింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పావ వివోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్థమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నతను చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత ఖుత్బాలో నేను హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ప్రస్తావన చేస్తుంటిని. అందులోని మిగిలిన కొంత బాగమును నేడు నేను ప్రస్తావింతును. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కు ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్‌కు పాత స్నేహపూర్వక సంబంధములుండెను. దీని గురించి ఒక కథనము బుఖారిలో వివరంగా ప్రస్తావించబడినది.

చరిత్ర పుస్తకము తబ్రిలో ఇట్లు వివరములు ప్రస్తావించబడెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇట్లు తెలిపిరి. మక్కాలో ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్ నాకు మిత్రునిగా ఉండేవాడు. అప్పుడు నా పేరు అబ్దె అమ్‌రూ అని ఉండేది. మక్కాలో నేను ఇస్లాం స్వీకరించినప్పుడు నా పేరు అబ్దుర్రహ్మాన్ అని పెట్టబడెను. అక్కడే వుండగా నేను అతనితో కలిసినప్పుడు అతడు నన్ను ఓ అబ్దె అమ్‌రూ! నువ్వు నీ తండ్రి పెట్టిన పేరును విడిచి పెట్టినావా! అని అనేవాడు. అవునని నేను చెప్పేవాడిని.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధము రోజున ప్రజలు వెనుకకు జరిగినప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి నిలకడగా వున్నారు.

ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ రజి ఇట్లు తెలిపిరి. హిజ్రి 14వ సంవత్సరములో జసర్ యుద్ధము సందర్భమున హజ్రత్ ఉమర్ రజినకు హజ్రత్ ఉబైద్ బిన్ మస్‌వూద్ రజి అమరులైనట్లు వార్త అందినది. జసర్ యుద్ధము గురించి ఇంతకు ముందు కూడ ప్రస్తావన వచ్చినది.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో వివిధ తెగల వారికి నివాసముండుటకు భూమిని కేటాయించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి తెగవారికి మస్జిద్-ఏ- నబ్వీ వెనుక ఉన్నటు వంటి దట్టమైన ఖర్జూరపు చెట్లు ఉన్నటు వంటి ప్రాంతాన్ని నివాసము ఉండడం కొరకు కేటాయించారు. మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి కుటుంబీకులకు వేరుగా కొంత భూభాగాన్ని కేటాయించారు. కుటుంబీకుల నుండి హజ్రత్ జుబైర్ రజి ఆ భూమిని కొనుగోలు చేసెను.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరోక గొప్ప భాగ్యమును అనుగ్రహించారు. నమాజ్ చదువించి మంచి పని చేశావు అని కొనియాడడమే కాకుండా, నేను నీ ఇమామత్‌లో నమాజ్ సలుపడం నీవు ఒక పుణ్యస్వభావుడవు అనుటకు ఒక నిదర్శనం అని కూడ తెల్పినారు.

సఅద్ బిన్ ఇబ్రాహీం రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఒకే వస్త్రమును కప్పుకొనేవారు. లేదా ఏదో ఒక సమయంలో వారు ఒకే వస్త్రమును కప్పుకొని ఉండడాన్ని చూసి ఉండవచ్చును. ఆ వస్త్రము నాలుగు వందల నుండి ఐదు వందల వరకు విలువ చేస్తుంది.

హజ్రత్ అబూబకర్ రజి అనారోగ్యముతో మృతి చెందు సమయంలో హజ్రత్ ఉమర్‌ను రజి ఖలీఫాగా నియమించారు. హజ్రత్ అబూబకర్ రజి గారు అలా సంకల్పించుకున్న సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను పిలిపించారు. ఆపై ఉమర్ రజిను గూర్చి నీ అభిప్రాయమేమిటి? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి ఇలా సమాధానమిచ్చారు. ఓ ప్రవక్త యొక్క ఖలీఫా! వారు ఇతరుల కన్న మరియు మీ అభిప్రాయము కన్న గొప్పవారు. కాని వారి స్వభావం కఠినముగా ఉంటుంది.

ప్రారంభకాలంలో అనుచరులు చేసిన త్యాగాలు అంత గొప్పవి. వాటితో పోటి పడడమే సాధ్యము కాదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌ను గూర్చి ఇలా తెల్పినారు: వారు ముసల్మానుల నాయకులకే నాయకుల వంటివారు. మరల ఇలా కూడ తెల్పినారు: అబ్దుర్రహ్మాన్ ఆకాశంలో కూడ న్యాసవంతుడే, ఈ భూలోకంలో కూడ న్యాసవంతుడే.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మూడు రోజుల వరకు మదీనాలోని ప్రతి ఇంటికి వెళ్ళారు. మీరు ఎవరిని ఖలీఫాగా స్వీకరిస్తారు అని స్త్రీ, పురుషుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అందరు హజ్రత్ ఉస్మాన్ గారి ఖిలాఫత్ తమకు ఆమోదయోగ్యమని అభిప్రాయాన్ని వెల్లడించారు. ఫలితముగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు కూడ హజ్రత్ ఉస్మాన్ గారినే బలపర్చినారు. అలా వారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి జీవితాన్ని గూర్చి, వారి సత్కార్యములను గూర్చి, వారి జీవన శైలిని గూర్చి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించెను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 జూన్ 2020,(19 ఎహ్‌సాన్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఖుత్బాలో నేను హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ప్రస్తావన చేస్తుంటిని. అందులోని మిగిలిన కొంత బాగమును నేడు నేను ప్రస్తావింతును. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కు ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్‌కు పాత స్నేహపూర్వక సంబంధములుండెను. దీని గురించి ఒక కథనము బుఖారిలో వివరంగా ప్రస్తావించబడినది. అందులో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇట్లు తెలిపిరి. నా ధనము, ఆస్తిని అతడు మక్కాలో రక్షించవలెనని నేను అతని ధనము, ఆస్తిని మదీనాలో రక్షిస్తానని అతనికి నేను ఒక సారి ఉత్తరము వ్రాసాను. నేను నా పేరు అబ్దుర్రహ్మాన్ అని వ్రాయగా, అతడు నాకు అబ్దుర్రహ్మాన్ ఎవరో తెలియదు, ఇస్లాం కంటే పూర్వము ఉన్నటువంటి పేరును నాకు తెలుపుము లేదా వ్రాయుము అని ఉమయ్యహ్ వ్రాసెను. కావున నేను నా పేరు అబ్దె అమ్‌రూ అని వ్రాసినాను. బదర్ యుద్ధములో అందరు నిద్రకు ఉపక్రమించిన తర్వాత అతణ్ణి రక్షించుటకు నేను ఒక పర్వతము వైపునకు వెళ్ళాను. కాని బిలాల్ రజి అతణ్ని ఎక్కడి నుండో చూశాడు. బిలాల్ రజి వెళ్లి అన్సార్‌ల ఒక సమూహములో నిలబడి ఇతడు ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్ ఇతడు తప్పించుకొన్నచో నాకు మేలు జరగదని గట్టిగా అరిచాడు. బదులుగా హజ్రత్ బిలాల్‌తో పాటు కొందరు మమ్ములను అనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్‌ను వెంబడిస్తు బయలు దేరారు. వీరు రజి అతనిని రక్షించుటకు, శరణిమిచ్చుటకు అతనికి వద్దకు వెళ్ళారు. వారిట్లనిరి. వారు మా వద్దకు చేరుకుంటారని, మమ్ములను పట్టుకుంటారని నేను భయపడ్డాను. నేను అతని కుమారుణ్ణి అతనిని రక్షించుటకు వెనుక రమ్మని చెప్పాను. తద్వారా ముసల్మానులు అతనితో పోరాడడంలో నిమగ్నపోతారని భావించాను. అనగా ముస్లిములు అతనితో వివాదములో నిమగ్నమై యుండగా మేము కొంచెం ముందుకు వెళ్లిపోతామని

భావించాము. ఆ విధముగా మేము సురక్షితము కావచ్చును. నేను అతనిని దూరము తీసుకపోగలను అని భావించాను. కాని ముసల్మానులు అతనిని హతమార్చినారు. అనగా అతని కుమారుణ్ణి చంపివేసారు. వారు నా ఎత్తుగడను ఫలించకుండా విఫలము చేసి, మరల మమ్ములను వెంబడించారు. ఉమయ్యహ్ చాలా లావుగా ఉన్నందున అతడు త్వరగా తప్పించుకోలేక పోయాడు. తుదకు మరల వారు మమ్ములను పట్టుకొన్నారు. నేను అతనిని కూర్చో అనగా అతడు కూర్చొనెను. నేను అమాంతం అతనిపై వంగితిని. కాని వారు నా క్రింది నుండి అతనిని ఖడ్గముతో దాడి చేసి అతనిని చంపి వేశారు. వారిలోని ఒక వ్యక్తి ఖడ్గము వలన నా కాలుకు కూడ గాయమైనది. (సహి బుఖారి, కితాబుల్ వకాలతు, బాబ్ ఇజా కుల్లి ముస్లిమ్ హర్బియా ఫి దారుల్ హర్బి, హదీస్ 2301).

చరిత్ర పుస్తకము తబ్రిలో ఇట్లు వివరములు ప్రస్తావించబడెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇట్లు తెలిపిరి. మక్కాలో ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్ నాకు మిత్రునిగా ఉండేవాడు. అప్పుడు నా పేరు అబ్దె అమ్రూ అని ఉండేది. మక్కాలో నేను ఇస్లాం స్వీకరించినప్పుడు నా పేరు అబ్దుర్రహ్మాన్ అని పెట్టబడెను. అక్కడే వుండగా నేను అతనితో కలిసినప్పుడు అతడు నన్ను ఓ అబ్దె అమ్రూ! నువ్వు నీ తండ్రి పెట్టిన పేరును విడిచి పెట్టినావా! అని అనేవాడు. అవునని నేను చెప్పేవాడిని. కాని నాకు రహ్మాన్ తెలియదు, కావున నువ్వు మరో పేరు పెట్టుకున్నచో బాగుండును, నేను అదే పేరుతో నిన్ను పిలుస్తాను. నువ్వు నీ పాత పేరు పలికినచో నువ్వు సమాధానము ఇవ్వవు. నాకు తెలియని పేరుతో నేను నిన్ను పిలువను అని సలహా ఇచ్చెను. అందుకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇట్లనేవారు. నన్ను అబ్దే అమ్రూ అని పిలిచినప్పుడు నేను సమాధానము ఇచ్చేవాడిని కాదు. అతడితో నేనిట్లంటిని. ఓ అబూ అలీ! నువ్వు దీని గురించి నీ ఇష్టము వచ్చినట్లు నిర్ణయము తీసుకొనుము. కాని నేను పాత పేరుతో పిలిస్తే సమాధానము ఇవ్వను. సరే నీ పేరు అబ్దె ఇలాహ్ అని పెట్టుతాను అనెను. నేను కూడ సరే అని అన్నాను. కావున ఆ తర్వాత అతడు నాకెక్కడ కలిసినా నన్ను అబ్దె ఇలాహ్ అని పిలిచేవాడు. నేను అతనికి సమాధానము ఇచ్చేవాడిని. అతనితో నేను మాట్లాడేవాడిని. ఈ పరిస్థితిలోనే బదర్ యుద్ధము సంభవించెను. నేను ఉమయ్యహ్ దగ్గరి నుండి వెళ్తుండగా అతడు తన కుమారుడు అలీ బిన్ ఉమయ్యహ్ చెయ్యి పట్టుకొని నిలబడి వుండెను. నా దగ్గర చాలా రక్షక కవచములుండెను. నాకు లభించినటు వంటి ఆ రక్షక కవచములను ఎత్తుకొని నేను వెళ్తుంటిని. ఓ అబ్దె ఉమర్! అని అతడు నన్ను పిలిచిను. నేను ఎలాంటి సమాధానము ఇవ్వలేదు. అప్పుడుతడు ఓ అబ్దె ఇలాహ్ అని పిలిచెను. నేను ఏమిటి? అని అడిగితిని. నువ్వు మోసుకె ళ్తున్న రక్షక కవచముల కంటే నీకు నేను ఎక్కువ కాదా అని అడిగెను. అయితే రా అని నేను అన్నాను. నేను రక్షక కవచములను అక్కడ పడవేసి అతనికి ఆశ్రయము ఇచ్చుటకు అతని, అతని కుమారుని చెయ్యి పట్టుకొన్నాను. వారిద్దరిని నా వెంట తీసుకొని వెళ్తుంటిని. నేడు గడిచి నటువంటి దినమును నేనెన్నడు చూడలేదని ఉమయ్యహ్ అనెను. నేను తండ్రి కొడుకుల చేతులు పట్టుకొని మధ్యలో నడుస్తుంటిని. అప్పుడు అతడు నన్ను "మీలో పెద్ద పక్షి రెక్క తన యదకు గుర్తుగా పెట్టుకున్న వ్యక్తి ఎవరు? " అని అడిగెను. అందుకు నేను "వారు హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి" అని నేను సమాధానమిచ్చాను. అతడి వల్లనే మా పరిస్థితి ఇలా తయారైనదని అతడనెను. నేను వారిని తీసుకొని వెళ్ళుచుండగా. ఇంతలోనే బిలాల్ రజి వారిని నా వెంట ఉండగా చూశాడు. ఇస్లాంను వీడవలెనని మక్కాలో ఉమయ్యహ్ బిలాల్ రజిను హింసించేవాడు. అతడు వీరిని మక్కాలో వున్నప్పుడు మిట్ట మధ్యాహ్నము బండలున్న పర్వతముపైకి తీసుకెళ్లి వెళ్ళకిల పడుకోబెట్టి ఒక పెద్ద రాయి అతని చాతిపై పెట్టించేవాడు. అనంతరం నువ్వు ముహమ్మద్ మతమును వీడిచి పెట్టనంత వరకు నీకు ఇలాగే శిక్ష లభించునని బెదిరించేవాడు. ఇంతటి కఠిన శిక్ష అనుభవిస్తున్న సమయంలో కూడ బిలాల్ రజి అహద్ అహద్ అనగా అల్లాహ్ ఒక్కడే అల్లాహ్ ఒక్కడే అని పలుకేవారు. కనుక బిలాల్ రజి అతనిని చూడగానే ఇతడు ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్ మక్కాలో అవిశ్వాసుల నాయకుడు. ఇతడు తప్పించుకున్నచో నాకు విముక్తి లభించదని బిలాల్ రజి అరిచారు. హజ్రత్ బిలాల్ రజితో ఓ ఇబ్నె సౌదా! నువ్వు నా మాట వింటున్నావా! అని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వారికి నచ్చజెప్పుటకు ప్రయత్నిస్తున్నప్పటికి బిలాల్ రజి మాత్రం ఇతడు తప్పించుకున్నచో నాకు విముక్తి లభించదని గట్టిగా అరవడం ప్రారంభించెను. ఆపై మరల గట్టిగా " ఓ అల్లాహ్ సహాయకులారా! ఇతడు ఉమయ్యహ్ బిన్ ఖల్ఫ్ మక్కాలో అవిశ్వాసుల నాయకుడు. ఇతడు తప్పించుకొన్నచో నాకు విముక్తి లభించదు." అని అరిచెను. వారు అలా పిలిచినందుకు ప్రజలు మమ్ములను నాలుగు వైపుల చుట్టుముట్టిరి. ఒక విధంగా బంధించిరి. నేను అతనిని రక్షించసాగితిని. ఒక వ్యక్తి అతని కుమారునిపై ఖడ్గముతో దాడి చేయగా అతడు పడిపోయెను. అప్పుడు ఉమయ్యహ్ ఎలా అరిచినాడనగా అటువంటి అరుపు నేనెన్నడు వినలేదు. అల్లాహ్ ప్రమాణముగా! నేను నీకు ఇప్పుడు ఎలాంటి సహాయము చేయలేను. కావున పారిపో అని నేను అతనికి చెప్పగా అతడు పారిపోలేక పోయెను. ఇంతలోనే ఆక్రమణదారులు వారిద్దరిపై దాడి చేసి వారిద్దరిని హతమార్చరి. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇట్లనేవారు. అల్లాహ్ తఆలా బిలాల్ రజిను కరుణించుగాక! నా రక్షక కవచములు కూడ పోయినవి. నేను పట్టుకున్న ఖైదీలను కూడ నాతో బలవంతంగా లాక్కున్నాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 35, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధము రోజున ప్రజలు వెనుకకు జరిగినప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి నిలకడగా వున్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 95, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి నకు 21 గాయాలు తగిలినవి. కాలిలో వచ్చిన గాయము వలన వారి రజికి కుంటితనము ఏర్పడినది. ముందటి రెండు దంతాలు కూడ విరిగిపోయాయి. (ఉసదుల్ ఘాబా ఫిమఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 476, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హజ్రత్ అబ్నె ఉమర్ రజి ఇట్లు తెలిపిరి. షాబాన్ ఆరు హిజ్రిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి నాయకత్వములో ఏడు వందల మంది సైనికులతో కలిపి దోమతుల్ జందల్ వైపునకు పంపిరి. తమ పవిత్ర హస్తముతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నల్లటి రంగు తలపాగ వారి తలకు కట్టారు. దాని రుమాలు వారి భుజాల మధ్య వేసిరి. అనంతరం వారిట్లనిరి. ఓ అబూ ముహమ్మద్! దోమతుల్ జందల్ నుండి నాకు ప్రమాదకరమైన వార్తలు అందుతున్నవి. మదీనాపై దాడి చేయుటకు అక్కడ సైన్యము గుమికూడుతున్నది. కావున నువ్వు దైవ మార్గములో జిహాద్ చేయుటకు అక్కడికి చేరుకొనుము. ఏడు వందల సైనికులు మీ వెంట వచ్చెదరు. దోమతుల్ జందల్ చేరుకొని






అక్కడి నాయకునికి, అతని తెగకు కల్బ్‌నకు మొదట ఇస్లాం సందేశము అందించుము. అయినను యుద్ధము చేయవలసిన పరిస్థితి ఎదురైనచో ఎవరిని మోసగించకుము. అవినీతి, మోసమునకు పాల్పడకుము. పిల్లలను, స్త్రీలను హతమార్చకుము. దైవుని పట్ల మోసమునకు పాల్పడువారి నుండి ప్రపంచమును పవిత్రముగా చేయుము. ఈ జాగ్రత్తలతో యుద్ధమునకు అనుమతించిరి. ఈ విధంగా హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దోమతుల్ జందల్ చేరుకొని మూడు రోజుల వరకు వారికి ఇస్లాం ఆహ్వానము అందించారు. వారు మూడు రోజుల వరకు నిరాకరించిరి. అనతరం క్రైస్తవుడైన అస్‌బఘ్ బిన్ అమర్ కల్బి నాయకుడు ఇస్లాం స్వీకరించెను. కావున హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వెంటనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వివరములన్నియు వ్రాసి పింపారు. ఫలితముగా హుజూర్ (స) "ఆ నాయకుని కుమార్తె తమాజర్‌తో నువ్వు వివాహము చేసుకో" అని అనుమతినిచ్చారు. కావున హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఆమెను వివాహమాడిరి. ఆమెతో కలిసి మదీనాకు చేరుకున్నారు. తమాజర్ తర్వాత ఉమ్మె అబూ సల్మాగా పేరు పొందారు. (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 106) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 96, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) (అష్ర ముభష్షిర రచయిత బషీర్ సాజిద్ పుట 875, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహోర్).

ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ రజి ఇట్లు తెలిపిరి. హి|జ్రి 14వ సంవత్సరములో జసర్ యుద్ధము సందర్భమున హ|జ్రత్ ఉమర్ రజినకు హ|జ్రత్ ఉబైద్ బిన్ మస్‌వూద్ రజి అమరులైనట్లు వార్త అందినది. జసర్ యుద్ధము గురించి ఇంతకు ముందు కూడ ప్రస్తావన వచ్చినది. పారసీకుల ఒక ఏనుగు తొక్కి వేసెను. నేను తెలుపుతున్నదేమనగా పారసీకులు కిస్రా ప్రజలలోని ఒక వ్యక్తిని అన్వేషించి నాయకునిగా ఎన్నుకున్నారని వార్త అందినప్పుడు వారు వలసదారులకు, అన్సార్‌కు జిహాద్ పిలుపునిచ్చిరి. మదీనా నుండి బయలు దేరి సరార్ ప్రాంతనమునకు చేరుకొని అక్కడ విడిది చేసారు. ఇది మదీనాలో గల ఒక పర్వతము పేరు. మదీనా నుండి ఇరాఖ్ వెళ్తుండగా మూడు మైళ్ల దూరాన మార్గమధ్యలో ఈ ప్రాంతము వస్తుంది. అక్కడ వారు విడిది చేసారు. అహ్‌ఫస్ చేరుకొనుటకు ముందట హ|జ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజిను పంపారు. వారు సైన్యములోని కుడి వైపు భాగమునకు హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను నియమించగా సైన్యములోని ఎడమ భాగమునకు జుబైర్ బనిల్ అవ్వామ్ రజి ను నియమించారు. హ|జ్రత్ అలీని మదీనాలో తనకు బదులుగా అమీర్‌గా నియమించి వచ్చారు. హ|జ్రత్ ఉమర్ రజి ప్రజలతో సలహా కోరగా పారస్‌నకు వెళ్ళాలని అందరు అభిప్రాయపడిరి. ఈ బృందము బయలు దేరినప్పుడు సరార్ వచ్చేంత వరకు హ|జ్రత్ ఉమర్ రజి ఎవరితో సలహా తీసుకోలేదు. ఇక్కడికి చేరుకొని వారు సలహా అడిగారు. హ|జ్రత్ తల్హా రజి తిరిగి వచ్చినప్పుడు వారు వారి అభిప్రాయానికే మొగ్గు చూపారు. మొదట అక్కడ హ|జ్రత్ తల్హా రజి లేకుండిరి. తిరిగి వచ్చినప్పుడు వారు కూడ సరే అన్నారు. ముందుకే వెళ్లవలెను. కాని హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వారిని ముందుకు వెళ్లకుండా నివారించిరి. నిలువరించుటకు హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఈ రకంగా కారణాలు చెప్పిరి. నేనింతకు ముందు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు తప్ప మరెవరి కొరకు నా తల్లి, తండ్రులను త్యాగము చేయలేదు. నేటి తర్వాత ఇక ముందు కూడ నేనెవరి కొరకు త్యాగము చేయను. కాని నేడు నేను చెప్పున్నదేమనగా నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! ఈ విషయములో చివరి తీర్పు నాకు వదిలేయండి. అప్పుడు ఖలీఫాగా వున్న హ|జ్రత్ ఉమర్ రజినకు వారు ఈ విధంగా సమాధానమిచ్చారు. మీరు అక్కడే అనగా సరార్ ప్రాంతములోనే ఆగి పోండి. ఒక పెద్ద సైన్యమును పంపండి. మీ సైన్యముల గురించి అల్లాహ్ తఆలా ఏ విధముగా తీర్పులు వెల్లడిస్తున్నారో ఆరంభము నుండి మీరు చూశారు. మీ సైన్యము ఓటమికి గురైనచో మీరు ఓటమికి గురైనట్లు అగును. ఆరంభములోనే మీరు హతమైనచో లేదా ఓటమికి గురైనచో భవిష్యత్తులో ముస్లిములు ఎన్నడు తక్బీర్ చదవలేరని, లాఇలాహ ఇల్లల్లాహ్ కలిమాను చదవలేరనే సందేహము నాకు కలుగుతుంది. ఈ మాటలన్ని మాట్లాడుతున్నప్పుడు హ|జ్రత్ ఉమర్ రజి ఒక వ్యక్తిని సైన్యాధికారిగా చేసి పంపాలని ఒక వ్యక్తిని అన్వేషిస్తుండిరి. ఇంతలోనే వారికి హ|జ్రత్ సాద్ రజి ఉత్తరము చేరినది. అప్పుడు హ|జ్రత్ సాద్ రజి దానములు వసూలు చేయుటకు సాద్ రజి నజద్‌లో నియమించ బడ్డారు ఎవరిని నియమించాలని, ఈ కార్యము ఎవరికి అప్పగించాలని నాకు చెప్పమని హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను హ|జ్రత్ ఉమర్ రజి అడిగిరి. ఆ వ్యక్తి నాకు లభించాడని హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తెలిపిరి. అతడెవరని హ|జ్రత్ ఉమర్ రజి అడిగిరి. రణరంగ వీరుడు సాద్ బిన్ మాలిక్ రజి అని హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి తెలిపిరి. అనగా చాలా ధైర్యము గల వ్యక్తి. మంచి సైన్యాధికారి. అతనిని కమాండర్‌గా చేసి పంపవలెను. ఇతర వ్యక్తులు కూడ ఇదే సలహాను బలపరిచారు. ఇది తిబ్రి చరిత్రలో వ్రాసి వున్నది. (తిబ్రి, సంపుటి 3, పుట 381-382, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987) (అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 287, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (ప్రాంగ్ సీరత్ సయ్యద్ ఫజలుర్రహ్మాన్ పుట 172, జవాహిరుల్ అకాడమి కరాచి 2003).

ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో వివిధ తెగల వారికి నివాసముండుటకు భూమిని కేటాయించారు. హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి తెగవారికి మస్జిద్-ఏ- నబ్వీ వెనుక ఉన్నటు వంటి దట్టమైన ఖర్జూరపు చెట్లు ఉన్నటు వంటి ప్రాంతాన్ని నివాసము ఉండడం కొరకు కేటాయించారు. మరల హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మరియు హ|జ్రత్ ఉమర్ రజి కుటుంబీకులకు వేరుగా కొంత భూభాగాన్ని కేటాయించారు. కుటుంబీకుల నుండి హ|జ్రత్ జుబైర్ రజి ఆ భూమిని కొనుగోలు చేసెను. హ|జ్రత్ జుబైర్ రజి హ|జ్రత్ ఉమర్ రజి కుమారుల నుండి ఆ భూమిని కొనుగోలు చేశారు. అదే విధముగా " అల్లాహ్ తాలా ముసల్మానుల ద్వారా సిరియాను జేయింపజేసినప్పుడు నీకు ఫలాన చోట గల భూభాగామును కేటాయిస్తాను అని" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజితో వాగ్దానం కూడ చేశారు. కావున ఈ క్రమంలోనే హ|జ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో సిరియాపై ముసల్మానులు విజయం సాధించినప్పుడు హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కు ఆ భూభాగామును కేటాయించడం జరిగింది. ఆ భూభాగపు ప్రాంతము పేరు సలీల్. ఆ భూభాగమునే కేటాయించెదను అని వాగ్దానం చేయడం జరిగింది.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 105-106)

హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కు లభించిన మరొక భాగ్యమే మనగా, ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి ఇమామత్‌లో నమాజ్ సలిపారు. ఈ విషయమును హ|జ్రత్ ముఘైరహ్ రజి ఈ విధముగా తెల్పినారు: వీరు అనగా హ|జ్రత్ ముఘైరహ్ రజి తబూక్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పాల్గొన్నారు. హ|జ్రత్

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ముఘైరహ్ రజి మరల ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహిర్భూమి కోసం ఫజర్ నమాజ్‌కు ముందే బయటికి వెళ్ళారు. నేను కూడ హుజూర్ (స) తో పాటు నీళ్ళతో కూడిన తోలు సంచిని తీసుకొని వెళ్ళాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహిర్భూమి పూర్తి చేసుకొని నా వద్దకు వచ్చారు. నేను వారికి కొద్ది దూరంలో నిలబడి యున్నాను. నేను ఆ తోలు సంచిలో నుండి నీళ్ళను వారి చేతులపై పోయగా, హుజూర్ (స) తమ చేతులను మూడు సార్లు కడుక్కొన్నారు. ఆ తరువాత హుజూర్ (స) తమ ముఖమును కడుక్కొన్నారు. ఆ తరువాత హుజూర్ (స) తమ భుజాలను వారు వేసుకున్న జుబ్బా నుండి బయటికి తీయుటకు ప్రయత్నించగా, ఆ జుబ్బా చేతులు భిగుసుగా ఉండడం వలన అందులో నుండి వారి భుజాలను బయటికి తీయలేక పోయారు. అందువలన వారు తమ భుజాలను జుబ్బా క్రింది భాగము నుండి బయటికి తీసి మోచేతుల వరకు కడుక్కొన్నారు. ఆ తరువాత హుజూర్ (స) తమ సాక్సులను నీళ్ళతడితో తూడ్చుకున్నారు. ఆ తరువాత ముందుకు వెళ్ళారు. ముఘైరహ్ రజి మరల ఇలా తెలిపెను. నేను కూడ హుజూర్ (స)తో పాటు ముందుకు కదిలాను. అలా మేము మా గుడారాల వరకు చేరుకోగా, ప్రజలు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ను ఇమామత్‌కు ముందుగా పంపించగా, వారు నమాజ్ చదువించడం ప్రారంభించారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు రకాతులలో ఒక రకాత్‌ను పొందారు. అనగా అప్పటి వరకు ఒక రకాత్ నమాజ్ పూర్తి అయినది. ఫజర్ నమాజ్ యొక్క రెండవ రకాత్ కొనసాగు తున్నది. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో కలసి నిలబడి రెండవ రకాత్‌ను పూర్తి చేసుకున్నారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి సలాం త్రిప్పగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నమాజ్‌ను పూర్తి చేసుకోవడం కోసం నిలబడ్డారు. అనగా మిగిలిన రెండవ రకాత్‌ను పూర్తి చేసుకొనుటకు లేచి నిలబడ్డారు. ఈ దృశ్యం ముసల్మానులను భయాందోళనకు గురి చేసింది. ఫలితముగా వారు అధికముగా దైవ సర్మణములు చేయడం ప్రారంభించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నమాజ్‌ను పూర్తి చేసుకున్న తరువాత ప్రజల వైపు చూస్తూ, మీరు సరైన పనియే చేశారు లేదా మీరు మంచి పనే చేశారు అని కొనియాడారు. వారు సమయాను కూలముగా నమాజ్ చదవడం వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు మంచి పనే చేశారని వారిని మెచ్చుకున్నారు. హజ్రత్ ముఘైరహ్ రజి మరల ఇలా తెల్పినారు: మేము నమాజ్ ప్రాంతానికి చేరుకొనగా అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి చేరుకున్న తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ను ఇమామత్ నుండి వెనుకకు తప్పించాలని నేను భావించాను. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫర్వాలేదు వారినే నమాజ్ చదువించ నివ్వుము అని తెల్పినారు. నమాజ్ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. ప్రతి ప్రవక్త తమ సమాజంలోని ఒక పుణ్యాత్ముడైన అనుచరుడి ఇమామత్‌లో తప్పక నమాజ్ సలుపును.

(సహి ముస్లిం కితాబుస్స్వలాత్ హదీస్ 274) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 95, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరోక గొప్ప భాగ్యమును అనుగ్రహించారు. నమాజ్ చదువించి మంచి పని చేశావు అని కొనియాడడమే కాకుండా, నేను నీ ఇమామత్‌లో నమాజ్ సలుపడం నీవు ఒక పుణ్యస్వభావుడవు అనుటకు ఒక నిదర్శనం అని కూడ తెల్పినారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి జొహర్ నమాజ్‌కు ముందు చాలా పెద్ద పెద్ద నమాజ్‌లు చదువేవారు. అనగా నఫిల్ నమాజ్ చదువేవారు. అజాన్ వినడంతోనే వెంటనే నమాజ్ కొరకు వచ్చేవారు.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 107)

మరొక కథనములో ఈ విధముగా గలదు: నేను అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను కానా కాబా వద్ద ప్రదక్షణాలు చేస్తూండగా, దుఆ చేస్తుండగా చూశాను. వారు ఇలా దుఆ చేసేవారు. "ఓ అల్లాహ్! నన్ను మనోలోభితనం నుండి కాపాడుము. "

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 107)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఈ విధముగా తెలియజేశారు: హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన సంవత్సరము వారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ గారిని హజ్ యాత్రీకులకు అమీర్‌గా నియమించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 3, పుట 379–380, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987)

అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ రజి గారు ఇలా తెలియజేశారు: ఒకసారి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తలలో పేల్లు ఉన్నాయని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఫిర్యాదు చేశారు. ఆపై ఓ రసూలుల్లాహ్! నేను పట్టు వస్త్రాలు ధరించుటకు మీరు నాకు అనుమతించగలరా? అని విన్నవించుకొనిరి. ఆ కాలంలో సాధరణముగా కాటన్ దుస్తువులు ధరించేవారు. ఏదో కారణం వలన తలలో పేల్లు పెరిగి పోయాయి. తలలో పుట్టి ఉండవచ్చును. బహుశా అంతము కాకపోవచ్చును. కావున వాటి నుండి కాపాడుకొనుటకు పట్టు వస్త్రాలు ధరించుటకు అనుమతిని కోరినారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, ధరించుకొనుము అని అనుమతినిచ్చారు. తరువాత కాలంలో అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒకసారి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తన కుమారుడైన అబూ సల్మాతో కలసి హజ్రత్ ఉమర్ రజిను మర్యాధ పూర్వకముగా పలక రించుటకు వచ్చెను. ఆ సమయంలో అబూ సల్మా పట్టు వస్త్రాలను ధరించి ఉండెను. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీరు ఏ వస్త్రాలను ధరించారు? అని ప్రశ్నిస్తూ, వెంటనే వారు అనగా హజ్రత్ ఉమర్ రజి అబూ సల్మా చొక్కా మెడ భాగంలో చేతిని వేసి ఆ చొక్కాను చింపి వేసారు. అప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి హజ్రత్ ఉమర్ రజితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ధరించుటకు అనుమతించిన విషయం మీకు తెలియదా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ ఉమర్ రజి నీ తలలో పేల్లు ఉన్నాయాని నీవు పిర్యాదు చేసి అనుమతిని కోరినందునే నీకు అనుమతినిచ్చారు. అంతేగాని మరెవరికి అనుమతించలేదు అని సమాధానమిచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 96, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

సఅద్ బిన్ ఇబ్రాహీం రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఒకే వస్త్రమును కప్పుకొనేవారు. లేదా ఏదో ఒక సమయంలో వారు ఒకే వస్త్రమును కప్పుకొని ఉండడాన్ని చూసి ఉండవచ్చును. ఆ వస్త్రము నాలుగు వందల నుండి ఐదు వందల వరకు విలువ చేస్తుంది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 96, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

అనగా పరిస్థితులు మెరుగు పడడం వలన విలువైన వస్త్రాలను

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ధరించేవారు. దేవుని అనుగ్రహాన్ని చూడండి. ప్రస్థానం చేయు సమయంలో వారి వద్ద ఏమియును లేకుండెను. కాని తరువాత కాలంలో విలువైన వస్త్రములను ధరించడం ప్రారంభించారు. అసంఖ్యామైన ఆస్తులను కూడ అల్లాహ్ తాలా వారి కొరకు కూడబెట్టెను.

హజ్రత్ అబూబకర్ రజి అనారోగ్యముతో మృతి చెందు సమయంలో హజ్రత్ ఉమర్‌ను రజి ఖలీఫాగా నియమించారు. హజ్రత్ అబూబకర్ రజి గారు అలా సంకల్పించుకున్న సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను పిలిపించారు. ఆపై ఉమర్ రజిను గూర్చి నీ అభిప్రాయమేమిటి? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి ఇలా సమాధానమిచ్చారు. ఓ ప్రవక్త యొక్క ఖలీఫా! వారు ఇతరుల కన్న మరియు మీ అభిప్రాయము కన్న గొప్పవారు. కాని వారి స్వభావం కఠినముగా ఉంటుంది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారితో " ఈ కఠినత్వం నా సున్నితత్వం వలన వారిలో ఏర్పడింది. నేను చాలా సున్నితముగా ఉంటాను అందుకే వారు కఠినముగా వ్యవహరిస్తుంటారు. తద్వారా వ్యవహారాలన్ని అదుపులో ఉంటాయి." అని అన్నారు. మరల హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: వ్యవహారం వారికి అప్పగించినచో వారు ఇలాంటి అనేక అలవాట్లను వదులు కుంటారు. వారిలో ఈ కఠినత్వం కనిపించదు. మరల ఇట్లన్నారు: ఓ అబూ ముహమ్మద్! నేను వారిని చాలా క్షుణ్ణముగా పరిశీలించాను. ఏదేని విషయంలో నేను ఎవరిపైనైన కోపోద్రిక్తుడినైనచో అనగా హజ్రత్ అబూబకర్ రజి తెల్పుచున్నారు. నేను ఎవరిపైనైన కోపోద్రిక్తుడినైనచో ఉమర్ రజి అతని విషయంలో శాంతిప జేసేవారు. అలాంటి సమయంలో ఉమర్ రజి సున్నితముగా వ్యవహరించాలని సూచించేవారు. ఎప్పుడైన ఎవరిపైనైన నేను చాలా సున్నితముగా వ్యవహరించినచో వారి పట్ల కఠినముగా వ్యవహరించవలెనని సూచించేవారు. మరల హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఓ అబూ ముహమ్మద్! నేను నీకు తెల్పిన విషయాలను మరెవరికి తెలియ నీయకుము. అందుకు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి సరే మంచిది అని బదులిచ్చారు.

(తారీఖే తిబ్రి సంపుటి 3, పుట ఇస్తఖ్లాఫ్ ఉమర్‌బిన్ ఖత్తాబ్ పుట 352, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)

మక్కా విజయం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కొన్ని బృందాలను ఏర్పాట్లు చేసి నలుదిక్కులలో ఉన్న వివిధ తెగలవారి వద్దకు పంపినారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ బృందంను కూడ బనూ జజీమా తెగ వైపు పంపారు. జజీమా తెగవారు మూర్ఖత్వపు కాలంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి తండ్రి అయినా ఔఫ్‌ను మరియు హజ్రత్‌ఖాలిద్ బిన్ వలీద్ గారి పిన్నాన అయినా ఫాఖిఅ బిన్ ముఘీరహ్‌ను హతమార్చారు. అక్కడ పొరపాటున హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ వలన వారి తెగకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలిసినప్పుడు అసంతృప్తిని వ్యక్త పరిచారు. ఆపై ఆ మృతుడికి పరిహారం కూడ చెల్లించారు. ఆ తెగ వారి నుండి హజ్రత్ ఖాలిద్ తీసుకవచ్చిన వాటికి వెల కట్టించారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు హజ్రత్ ఖాలిద్ వలన జరిగిన పొరపాటు గురించి తెలిసింది. అప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ హజ్రత్ ఖాలిద్‌తో అతడు నీ పిన్నాను హతమార్చినాడనే ఉద్దేశంతోనే నీవు అతనిని హతమార్చినావా? అని అడిగెను. అందుకు హజ్రత్ ఖాలిద్ కోపంతో అతడు నీ తండ్రిని కూడ హతమార్చినాడు కదా? అని అన్నాడు. ఆపై హజ్రత్ ఖాలిద్ నీవు ఈ వ్యవహారాన్ని పెంచుటకు వచ్చావా?. అనగా ఈ సందర్భము నుండి ప్రయోజనం పొందాలని చూస్తున్నావా?. నీవు మా కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించావు. అనగా నీవు ప్రారంభములో విశ్వసించిన వారిలో ఒకడివి. అందుకే గొప్పగా భావించుకుంటున్నావా?. ఆ ఉద్దేశంతోనే నన్ను మందలించుటకు వచ్చావా? అని మందలించెను. ఈ విషయం కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. ఎందుకనగా హజ్రత్ ఖాలిద్ కొంచం కోపంగా, ఆవేశంగా మాట్లాడినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే ఇలా అన్నారు. నా అనుచరులను వదిలివేయుము. ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో ఆ దేవుని ప్రమాణం! ఒకవేళ మీలో ఎవరైన ఉహద్ పర్వతమునకు సమామైన బంగారమును ధాన ధర్మాలు చేసినను, నా అనుచరులు చేసిన కొద్ది పాటి ధాన ధర్మములకు సాటి రాలేదు. ఇంత గొప్ప స్థాయి వారిది.

(రోషన్ సితారే , గులాం బారి సఫ్, సంపుటి 2, పుట 108-109)
( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 479, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

ప్రారంభకాలంలో అనుచరులు చేసిన త్యాగాలు అంత గొప్పవి. వాటితో పోటి పడడమే సాధ్యము కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌ను గూర్చి ఇలా తెల్పినారు: వారు ముసల్మానుల నాయకులకే నాయకుల వంటివారు. మరల ఇలా కూడ తెల్పినారు: అబ్దుర్రహ్మాన్ ఆకాశంలో కూడ న్యాసవంతుడే, ఈ భూలోకంలో కూడ న్యాసవంతుడే. ( అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 846, అబ్దుర్హ్మాన్ బిన్ ఔఫ్ రజి, దారుల్ జీల్ బెహ్‌రూత్ )

అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఒకసారి స్పృహ తప్పి పడిపోవునంతగా అనారోగ్యానికి గురైనారు. వారి శ్రీమతి నోటి నుండి ఒక్కసారిగా అరుపులు వచ్చాయి. అనగా చాలా అనారోగ్యానికి గురైనారు. ఆ బాధ వలన వారి నోటి నుండి ఆ అరుపులు వెలుబడ్డాయి. మొత్తానికి ఆ తరువాత వారి ఆరోగ్యం కుదుట పడ్డాక, వారికి కొంత మేరకు ఉపశమనం లభించాకా వారిట్లు తెల్పినారు: నేను స్పృహ తప్పిన సమయంలో ఇద్దరు వ్యక్తులు నా వద్దకు వచ్చారు. ఆ సమయంలో నేను చూసిన దృశ్యంలో ఇద్దరు వ్యక్తులు నా వద్దకు వచ్చారు. పదండి! అందరి కన్న గొప్ప న్యాసవంతుని ముందు మీ వ్యవహారమును ప్రవేశపెట్టెదము. అంతలోనే ఆ ఇరువురు వ్యక్తులకు మరొక వ్యక్తి ఎదురుపడెను. మూడవ వ్యక్తి కలిసినాడు. వారితో ఇట్లన్నాడు: ఇతనిని తీసుకవెళ్ళకండి. ఎందుకనగా ఇతడు తల్లి గర్భంలో ఉన్న సమయంలో నుండే అదృష్టవంతుడు. ఈ దృశ్యాన్ని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజితనను గూర్చి చూశారు.

(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 4, పుట 291, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

నౌఫిల్ బిన్ అయాస్ ఫజల్ ఇలా తెల్పినారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మా సమావేశాలలో కూర్చునేవారు. వారు ఎంతో మంచి మిత్రులు. ఒకరోజు వారు మమ్ములను వారి ఇంటికి తీసుకవెళ్ళారు. స్నానము చేసి బయటికి వచ్చారు. మా వద్దకు ఒక పళ్ళెమును తీసుకవచ్చారు. అందులో రొట్టెలు మరియు మాంసం ఉండెను. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు కాని ఒక్కసారి ఏడ్వసాగారు. అందుకు మేము ఓ అబూ ముహమ్మద్! నీవు ఎందుకు ఏడుస్తున్నావు? అని ప్రశ్నించాము. అందుకు వారు ఈ విధముగా సమాధానమిచ్చారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచం నుండి ఎలాంటి స్థితిలో వెళ్ళిపోయారనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు గాని, వారి కుటుంబ సభ్యులు గాని ఏనాడు కూడ కడుపు

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నిండా జొన్న రొట్టెలను భుజించలేదు. మరల వారిట్లు తెల్పినారు. మేము వెళ్ళుటలో ఆలస్యమైనంత మాత్రమున మాకు లభించిన వన్నీ మా శ్రేయస్సు కోరునవి మేము వాటిని భావించడం లేదు.

(అల్ అసాబ ఫిత్తమీజున్సహాబ, సంపుటి 4, పుట 291, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1995).

అనగా ఇంత కాలం మేము జీవించి ఉన్నాము. ఇలా ఉండడం మాకు మంచిదా? లేదా ఏదైన సమస్యనా? లేదా ఏదైనా పరీక్షనా మాకు అర్థం కావడం లేదు. ఇవి అనుచరులలో ఉన్నటు వంటి మనోభావాలు, దేవుని దైవభీతి. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి కుటుంబ సభ్యుల విషయంలో వ్యక్తపర్చునట్టి భావోద్వేగాలు. ఈ భావోద్వేగాలు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి కుటుంబ సభ్యుల వరకే పరిమితమయ్యేవి కావు. తమ తోటి అనుచరుల పట్ల కూడ వ్యక్తమయ్యేవి. అనుచరులకు పరస్పరం ఆదర్శవంతమైన ప్రేమాభిమానాలు ఉండేవి. ఈ క్రమంలోనే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ విషయంలోనే మరొక కథనము లభిస్తుంది. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి వద్దకు ఒక రోజు ఇఫ్తార్కొరకు భోజనంను పంపించడం జరిగింది. రకరకాల భోజనాలు దస్తర్ ఖానపై పర్చినప్పుడు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ వాటిలో నుండి ఒక ముద్దను తీసుకొన్నారు. రకరకాల భోజనాలు ఎదురుగా ఉన్నాయి. వాటిలో నుండి ఒక ముద్దను తీసుకున్నారు. ఆ ముద్దను నోటిలో పెట్టుకోగానే వారికి దు:ఖము వచ్చినది. అన్నంలో నుండి చేతిని తీస్తూ ఇలా అన్నారు: ముసయిబ్ ఉమర్ ఉహద్ యుద్ధంలో అమరులైనారు. వారు మాకన్న గొప్పవారు. వారి దుప్పటితోనే వారిని సమాధి చేయడం జరిగింది.అనగా శవవస్త్రము కొరకు వేరొక వస్త్రము లేకుండెను. కావున వారు ధరించిన వస్త్రమునే వారి శవ వస్త్రముగా భావించి వారిపై కప్పిరి. ఆ శవ వస్త్రపు పరిస్థితి కూడ ఎలా ఉండెననగా, ఒకవేళ కాళ్ళను కప్పినచో తల బయటికి కనిపించేది. తలను కప్పినచో కాళ్ళు బయటికి కనిపించేవి. మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ గారు ఇట్లన్నారు: హంజా అమరులైనారు. వారు కూడ నాకన్న గొప్పవారు. కాని మాకు సిరి సంపదలు, ప్రాపంచిక భోగభాగ్యాలు లభిస్తున్నాయి. చాలా ఎక్కువ సౌకర్యాలు లభించాయి. మా సత్కార్యాములకు ప్రతిఫలములు ఈ ప్రపంచములోనే మాకు లభించాయా అనే భయం మమ్ము పట్టుకుంది. ఆ తరువాత వారు ఏడుస్తూనే ఉండిపోయారు. భోజనంను వదిలి వేశారు. ఇవి వారికి అల్లాహ్ తాలా పట్ల ఉన్నటు వంటి భయభక్తులు.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 111-112)

విశ్వాసులకు తల్లి అయినటు వంటి హత్ర్ ఉమ్మే సల్మా గారు ఈ విధముగా తెల్పినారు: ఒకసారి వారి వద్దకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు వచ్చి ఇలా వేడుకున్నారు. ఓ నా తల్లి! అధిక సరి సంపదలు ఉన్నందు వలన ఎక్కడ నేను వినాశంనకు గురి అవుతానో అనే భయం నాలో గలదు. ఎందుకనగా, ఖురైష్‌లలో అందరి కన్న ఎక్కువ ధనవంతుడిని నేనే. అందుకు వారిట్లు సమాధానమిచ్చారు: ఓ కుమారుడా! ఖర్చు చేయుము. అనగా అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయుము. అలా చేసినచో వినాశనం అంటూ ఉండదు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. నా మిత్రులలో కొందరు నేను వారి నుండి దూరమైన తరువాత నన్ను మరల కలుసుకొను భాగ్యమును పొందలేరు. అనగా ఆ స్థాయిని వారు పొందలేరు. కొందరు అలా ఉంటారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అక్కడి నుండి బయటికి వస్తుండగా హజ్రత్ ఉమర్ వారిని కలిసారు. ఫలితముగా వారు హజ్రత్ ఉమర్ కు ఈ విషయాన్ని తెలియజేశారు. వెంటనే హజ్రత్ ఉమర్ స్వయముగా హజ్రత్ ఉమ్మే సల్మా వద్దకు చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. నేను అల్లాహ్ తాలా ప్రమాణ పూర్తిగా మిమ్ములను వేడుకుంటున్నాను. మీరు తెల్పిన వారిలో అనగా నన్ను మరల కలుసుకోరు అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన వారిలో నేను ఉన్నానా?. హజ్రత్ ఉమ్మె సల్మా లేరు అని సమాధానమిచ్చారు. హజ్రత్ ఉమర్‌తో మీరు వారిలో లేరు అని సమధానమిచ్చారు. కాని మీ తరువాత వారిలో ఎవరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుస్తారు? ఎవరు కలువరు? అనే విషయాన్ని మాత్రం ఖచ్చితముగా చెప్పలేను. అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారు తప్పకుండా చూస్తారని నేను చెప్పలేను అని తెల్పినారు. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు స్వర్గ శుభవార్తను పొందిన పది మందిలో ఒకరు. వారికి స్వర్గపు శుభవార్తను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమే ఇచ్చారు. అయినా కూడ వారిలో అల్లాహ్ తాలా పట్ల భయభక్తులు ఏ స్థాయిలో ఉండేవి అనగా వారు ఎల్లప్పుడు చింతనలోనే ఉండేవారు. హజ్రత్ ఉమ్మే సల్మా గారి నోటి వెంట ఈ విషయాన్ని వినగానే వెంటనే వారు అధిక మొత్తములో ధాన ధర్మాలు చేశారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఇలా తెలియజేశారు. హజ్రత్ ఉమర్ సిరియా వైపు బయలుదేరి సుర్గ్ ప్రాంతానికి చేరుకున్నారు. సుర్గ్ అనునది సిరియా మరియు హిజాజ్ మధ్యలో ఉన్నటు వంటి తబూక్ లోయ ప్రాంతంలోని ఒక నగరం పేరు. ఆ నగరం మదీనా నుండి 13 రాత్రులు ప్రయాణం చేసినంత దూరంలో గలదు. అనగా ఆ కాలంలో ఉన్నటు వంటి వాహనల దృష్ట్యా నిరంతరముగా 13 రాత్రులు ప్రయాణం చేస్తే చేరుకునేవారు. అక్కడి చేరుకోగానే అక్కడ సైన్యపు అధ్యక్షుడైన హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరహ్ మరియు వారి మిత్రులు కలిసారు. ఈ ఘటన హిజ్రి 18వ సంవత్సరము, హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ కాలంలో సిరియా దేశంపై విజయం సాధించిన తరువాత జరిగిన ఘటన. సిరియాలో మహామ్మారి ప్రభలిందని వారు హజ్రత్ ఉమర్‌కు తెలియజేశారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ మరల ఇలా తెల్పినారు: అందుకు హజ్రత్ ఉమర్ ఈ విషయంలో సలహాలు ఇచ్చుటకు నా వద్దకు మొట్ట మొదటి కాలపు ప్రస్థావీకులను తీసుక రమ్మని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి సలహాలు ఇచ్చెదరో తెలుసుకొనుటకు మొట్ట మొదట ప్రస్థానం చేసిన వారిని పిలిపించండి అని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ వారిని సలహాలు కోరగా ఆ ప్రస్థావీకులలో భిన్నభిప్రాయాలు చోటు చేసుకున్నాయి. కొందరు ఈ వ్యవహారంలో వెనుకడు వేయకూడదని సలహా ఇచ్చారు. అనగా ప్రయాణాన్ని కొనసాగించాలని సలహా ఇచ్చారు. మరి కొందరు మాత్రం ఈ సైన్యంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఉన్నారు. కావున వారిని ఈ మహామ్మారికి గురి చేయడం సబబు కాదని, తిరిగి వెళ్ళిపోవడమే శ్రేయస్కరం అని సలహా ఇచ్చారు. హజ్రత్ ఉమర్ ముహాజిర్లను పంపించారు, ఆపై సలహాలు తీసుకోవడం కోసం అన్సార్‌లను పిలిపించారు. కాని అన్సార్‌లలో కూడ ముహాజిర్ల వలే భిన్నాభిప్రాయాలు ఏర్పాడ్డాయి. అనగా, కొందరు తిరిగి వెళ్ళిపోవడమే ఉత్తమము అని, మరి కొందరు ప్రయాణమును కొనసాగించవలెనని సలహాలు ఇచ్చారు. హజ్రత్ ఉమర్ అన్సార్‌లను కూడ పంపించారు. ఆ తరువాత ఖురైష్‌లకు చెందిన వృద్ధులను తీసుకరమ్మని ఆదేశించారు. ఖురైష్‌లలో కూడ ఎవరైతే మక్కా విజయము తరువాత ఇస్లాంను స్వీకరించి మదీనాకు వచ్చారో వారిని మాత్రమే పిలిపించమని ఆదేశించారు. వారిని పిలిపించగా వారందరు ముక్తకఠంతో వీరందరిని తీసుకొని మీరు తిరిగి వెళ్ళిపోవడమే శ్రేయస్సుకరమని, అక్కడికి వెళ్ళవలసిన అవసరం ఏమియును లేదని ఒకే సమాధానమును ఇచ్చారు. అక్కడ మహామ్మారి ప్రభలుతున్నప్పుడు అక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదు. మహామ్మారి ప్రభలుతున్న ప్రాంతానికి ప్రజలను తీసుకొని వెళ్ళడం సరికాదు. ఫలితముగా హజ్రత్ ఉమర్ సలహాలను స్వీకరిస్తూ అక్కడి నుండి వారందరిని తీసుకొని తిరిగి వచ్చారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రహ్ ఆ సమయంలో దేవుని నియమావళి నుండి మీరు తప్పించుకోవడం సాధ్యమా? అని ప్రశ్నించెను. మీరు ఈ మహామ్మారి భయంతో తిరిగి వెళ్ళుచున్నారు. దైవ నిర్ణయం మేరకు ఈ వ్యాధి, ఈ మహామ్మారి ప్రభలుతుంది. దీని నుండి తప్పించుకోవడం సాధ్యమేనా?. హజ్రత్ ఉమర్ హజ్రత్ అబూ ఉబైదహ్‌తో ఇలా అన్నారు. ఓ అబూ ఉబైదహ్! నీవు కాకుండా మరెవరైనా ఈ విషయంను ప్రశ్నించినచో బాగుండేది. నిజమే మేము దైవ నిర్ణయం నుండి తప్పించుకొనుటకు ప్రయత్నిస్తూ మరొక

దైవ నిర్ణయం వైపు వెళ్ళుచున్నాము. దైవ నిర్ణయం అంటే ఏమిటి అనే విషయాన్ని హజ్రత్ ఉమర్ మరల ఇలా అన్నారు. ఒకవేళ నీ వద్ద ఒంటెలు ఉన్నచో వాటిని తీసుకొని నీవు  రెండు భాగాలుగా ఉన్నటువంటి ఒక లోయలోకి తీసుకెళ్ళి ఒక భాగము గడ్డితో పచ్చదనముగా ఉండగా, మరో భాగము ఎండిపోయి ఉండగా, వాటిలో నీవు గడ్డితో పచ్చగా ఉన్నటు వంటి భాగాములో వాటిని మేపలేవా?. ఇది కూడ దైవ విధితమే. ఒకవేళ నీవు ఎండిపోయిన భాగంలో మేపినను అది కూడ దైవ విధితమే అవుతుంది. ఇప్పుడు అల్లాహ్ దైవ విధితము నీకు రెండు రకాల అవకాశాలను ఇచ్చింది. ఒకటి పచ్చదనం ఉండడం. ఇది కూడ దైవవిధితము. మరొకటి ఎండిపోయి కేవలం మట్టి కొట్టాడుతున్న నేల ఉండడం. ఇది కూడ దైవ విధితమే. అక్కడక్కడ మొక్కలున్నాయి, కొద్ది మొత్తంలో గడ్డి ఉన్నది. ఇప్పుడు నీవు సమాధానము ఇవ్వుము. పచ్చదనము ఒక దైవ విధితము వలన మొలిచింది. మాడిపోయి ఉన్నటువంటి నేల మరొక దైవ విధతము వలన ఏర్పడింది. ఈ రెండు దేవుని విధితములే.  ఇప్పుడు ఏది మంచిది అని ఎంచుకునే అవకాశం నీ చేతిలో గలదు. ఊహించునదేమనగా నీవు పచ్చదనంతో ఉన్న భాగంలోనే ఒంటెలను మేపెదవు. కథకుడు మరల ఇలా తెలిపెను. హజ్రత్ ఉమర్ వారికి ఈ విషయాలను నచ్చజెప్పసాగెను. ఇంతలోనే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అక్కడికి చేరుకున్నారు. తమ స్వంత పని వలన వారు ముందుగా అక్కడికి చేరుకోలేకుండిరి. వారు ఇలా అన్నారు. ఈ సమస్యకు నా వద్ద ఒక పరిష్కారం గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా అన్నారు. మీరు అందరి నుండి సలహాలను సేకరిస్తున్నారు కదా. నా వద్ద ఈ విషయంలో ఒక పరిష్కారం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. ఏ దేని ప్రాంతములో  మహామ్మారి ప్రభలుతుందని నీకు తెలిసినచో మీరు అక్కడికి వెళ్ళకండి. ఒకవేళ నీవు ఉన్నటు వంటి ప్రాంతములో ఏదేని మహామ్మారి ప్రభలుచున్నచో నీవు అక్కడి నుండి తప్పించుకొని ఇతర ప్రాంతాలకు వెళ్ళకుము. ఏ ప్రాంతములో మహామ్మారి ప్రభలుతుందో ఆ ప్రాంతానికి వెళ్ళకూడదు. నీవు ఉన్నటు వంటి ప్రాంతములో ఏదేని మహామ్మారి వ్యాపిస్తున్నచో ఆ ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదు. నీవు ఉన్నచోటనే ఉండుము. తద్వారా ఆ వ్యాధి గాని మహామ్మారి గాని ఇతర ప్రాంత ప్రజలకు సోకకుండా జాగ్రతలు తీసుకో.

నేడు ప్రపంచము ఈ ఆదేశమును లాక్‌డౌన్ వేళలో పాటిస్తున్నది. సమయానికి లాక్‌డౌన్ ప్రకటించిన దేశాలలో ఈ మహామ్మారిని అదుపు చేయుటలో సఫలీకృతులైనారు. అదుపు చేయుటలో  విజయం సాధించారు. వ్యాధిని నిలువరించ గలిగారు. ఏ ఏ దేశాలలో సమయానికి లాక్‌డౌన్ పాటించకుండా, నిర్లక్ష్యం వహించిన దేశాలలో ఈ మహామ్మారి ప్రభలుతూనే ఉంది. మొత్తానికి ఇదొక ప్రాథమిక సూత్రం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభకాలంలోనే తమ అనుచరులకు బోధించారు. ఇందుకు హజ్రత్ ఉమర్ అల్లాహ్ తాలా స్తోత్రములను పలుకుతూ తిరుగు ప్రయాణం చేశారు.

హజ్రత్ ముసవ్విర్ బిన్ ముఖ్రమా ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఆరోగ్యంగా ఉన్న సమయంలోనే తమ తరువాత ఖలీఫాను ప్రకటించమని కోరగా వారు తిరస్కరించారు. తరువాత ఒక రోజు వారు మెంబర్‌పైకి ఎక్కి కొన్ని విషయాలను తెల్పినారు. ఆపై ఇలా అన్నారు. ఒకవేళ నేను మృతి చెందినచో మీ వ్యవహారము ఆ ఆరుగురు వ్యక్తుల చేతులలో ఉండును.  ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుటకు ముందే ఆ ఆరుగురు వ్యక్తుల పట్ల సంతృప్తిని వ్యక్తపర్చినారు. హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ మరల మీ నాయకుడు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్  మరియు మీ నాయకుడైన హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ మరియు మీ నాయకుడైన హజ్రత్ సఅద్ బిన్ మాలిక్. మరల ఇట్లనిరి. ఖబడ్దార్! మీరు తీర్మాణం చేయునప్పుడు దైవభీతిని ఏర్పర్చుకోండి. ఎన్నికలు జరుగునప్పుడు న్యాయబద్ధతను అనుసరించండి అని మిమ్ములను ఆదేశిస్తున్నాను. అబూ జఫర్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ షుఅరా సభ్యులను ఉద్దేశిస్తూ ఇలా తెల్పినారు: మీ వ్యవహారంలో పరస్పరం సలహాలు తీసుకోండి. ఒకవేళ ఇద్దరు ఇద్దరు ఎన్నుకోబడినచో మరల సలహాలు తీసుకోండి. ఒకవేళ నలుగురు ఒకవైపు ఇద్దరు ఒకవైపు ఉన్నచో అధికుల అభిప్రాయమును గౌరవించుము. జైద్ బిన్ అస్లం తమ తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు. హజ్రత్ ఉమర్ ఈ విధముగా తెల్పినారు: ఒకవేళ ముగ్గురు ఒకవైపు మరొ ముగ్గురు మరోవైపు ఉన్నచో ఎటు వైపు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఉండునో ఆ వర్గం వారి అభిప్రాయమును గౌరవించండి, వారి పట్ల వినయ విధేయతను ప్రదర్శించండి. అబ్దుర్రహ్మాన్ బిన్ సయీద్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ రజియల్లాహు అనుహు గాయపడిన సమయంలో వారు ఇలా తెల్పినారు. సుహైబ్ మీకు నమాజ్ చదువించును. అనగా హజ్రత్ సుహైబ్‌ను నమాజ్ చదువించుటకు ఇమాంగా నియమించారు. ఈ విషయాన్ని వారు మూడు సార్లు పలికారు. మీ వ్యవహారంలో సలహాలు సంప్రదింపులు  తీసుకోండి. ఈ వ్యవహారం ఆ ఆరుగురు సభ్యుల చేతిలో ఉండును. మీ ఆదేశాన్ని ఎవరైన అనుమానించినచో అనగా వ్యతిరేకించినచో వారి తలలు తీసి వేయండి. తదుపరి కాలంలో ఎప్పుడు ఖిలాఫత్ ఎన్నిక జరిగినను ఆ వ్యవహారం ఈ ఆరుగురిపైనే ఆధారపడి ఉండును. అప్పటి వరకు హజ్రత్ సుహైబ్ ప్రజలకు నమాజ్‌లు చదువించెదరు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా తెల్పినారు. హజ్రత్ ఉమర్ తమ మరణానికి కొద్ది సమయం ముందు హజ్రత్ అబూ తల్హాకు సందేశాన్ని పంపినారు. ఆ సందేశములో ఇలా తెల్పినారు. నీవు నీ అన్సార్ తెగలోని 50 మందిని తీసుకొని షుఅరమ్ సభ్యుల వద్దకు చేరుకొనుము. మూడు రోజులలో వారు తమలో ఒకరిని ఖలీఫా ఎన్నుకొనునంత వరకకు వారిని వదిలి వేయకుము. ఓ అల్లాహ్! నీవు వారిపై నా ఖలీఫావు.

ఇస్‌హాఖ్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా తెల్పినారు: హజ్రత్ అబూ తల్హా తన మిత్రులతో పాటు హజ్రత్ ఉమర్ సమాధి వద్ద కొద్ది సేపు నిలబడియున్నారు. ఆ తరువాత షుఅర సభ్యులతో కలసి యున్నారు. తరువాత ఆ షుఅర సభ్యులు తమ వ్యవహారమును హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు అప్పగించారు. వారు తమరికి నచ్చిన వారిని ఖలీఫాగా ప్రకటించు అధికారమును కల్పించారు. ఆ సమయంలో హజ్రత్ అబూ తల్హా తన మిత్రులతో కలసి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్  ఇంటి వద్ద హజ్రత్ ఉస్మాన్ బైఅత్ చేయునంత వరకు కాపాల కాసారు.

హజ్రత్ సల్మా బిన్ అబూ సల్మా తన తండ్రి ఆధారముగా ఇలా తెల్పినారు: అందరి కన్న ముందు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ హజ్రత్ ఉస్మాన్ గారి బైఅత్  చేశారు. ఆ తరువాత హజ్రత్ అలీ గారు బైఅత్ చేశారు. హజ్రత్ ఉమర్ స్వతంత్ర బానిస ఉమర్ బిన్ ఉమైరహ్ తన తాత గారిని ఆధారము చేసుకొని ఇలా తెల్పినారు: అందరి కన్న ముందు హజ్రత్ అలీ హజ్రత్ ఉస్మాన్ బైఅత్ చేశారు. ఆ తరువాత ప్రజలు బైఅత్ చేశారు. బుఖారిలో మరొక కథనము ఈవిధముగా గలదు: హజ్రత్ ఉమర్ నమాజ్ చదువించుటకు నిలబడి అల్లాహ్ అక్బర్ అని పలికిన కొద్ది సేపటికే వారిపై హత్యాఉదాంతంతో కూడిన దాడి జరిగింది. ఆ గాయాల స్థితిలోనే హజ్రత్ ఉమర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి చేయి పట్టుకున్నారు. ఆ సమయంలో వారు సమీపంలో ఉన్నారు. ఆపై వారిని ఇమామత్ కొరకు ముందుగా పంపినారు. ఆ సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ చాలా చిన్నపాటి నమాజ్‌ను చదువించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ ఎన్నిక ప్రక్రియలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి ప్రాధాన్యతను ఈ విధముగా తెల్పినారు: ముందుగానే రెండు కథనాలు ప్రస్తావించడం జరిగింది. వాటిలో కేవలం ఒకే చోట కొంత భిన్నాభిప్రాయము ఉన్నప్పటికి మిగిలిన కథనము మాత్రము ఒకే విధముగా గలదు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ గాయపడినప్పుడు ఇక వారికి కొన్ని రోజుల గడువే మిగిలిందనే విషయాన్ని వారు గ్రహించారు. కావున వారు ఆరుగురు వ్యక్తులను గూర్చి ఒక వసియ్యత్ చేశారు. వారు తమలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలి. ఆ ఆరుగురు వ్యక్తులు ఈ విధముగా గలరు.

హజ్రత్ ఉస్మాన్ , హజ్రత్ అలీ, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ సఅద్ బిన్ వఖాస్, హజ్రత్ జుబైర్, హజ్రత్ తల్హా వీటితో పాటు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌ను కూడ సలహాల సంఘంలో సభ్యునిగా ప్రకటించారు. కాని వారికి ఖిలాఫత్ విషయంలో ఎలాంటి హక్కు ఉండదని కూడ తేల్చి చెప్పారు. వీరందరు మూడు రోజులలోనే ఖలీఫాను ఎన్నుకోవాలని వసియ్యత్ చేశారు. ఆ మూడు రోజుల కొరకు హజ్రత్ సొహైబ్‌ను నమాజ్ చదువించుటకు నియమించారు. సలహాలు మరియు పర్యవేక్షణ వంటి బాధ్యతలను మిఖ్దాద్ బిన్ అస్వద్‌కు అప్పగించారు. ఆపై వారందరిని ఒక చోట త్వరగా ఏకమయ్యేందుకు ఒత్తిడి చేయాలని, ఆపై స్వయముగా ఖడ్గము చేత పట్టుకొని సలహా సమయంలో ద్వారము వద్ద కాపల కాయమని కూడ సూచించారు. గత కథనములో హజ్రత్ తల్హా ప్రస్తావన వచ్చింది. కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ వివిధ కథనాలను ఆధారము చేసుకొని ఆ బాధ్యతను హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్‌కు అప్పగించారిని నిర్ధారణకు వచ్చారు. అనగా ఖలీఫా ఎన్నుకోబడునంత వరకు. మరల ఇట్లనిరి: ఎవరినైతే అధికులు ఎన్నుకుంటారో వారిబైఅత్ మిగిలిన ప్రజలు చేయాలి. ఒకవేళ ఎవరైన వ్యతిరేకించినచో వారిని హతమార్చాలి. ఒకవేళ ఇరువైపు ముగ్గురు ముగ్గురు వచ్చినచో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఎవరిని బలపర్చునో వారిని ఖలీఫాగా ఎన్నుకోబడును. ఒకవేళ ఈ తీర్మాణంను అంగీకరించనిచో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్‌ఔఫ్‌గారు ఎటువైపు ఉండునో వారిలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలి. ఒకవేళ ఐదుగురు అనుచరులు ఎవరినైతే ఖలీఫాగా ఎన్నుకొందురో అనగా ఖిలాఫత్ ఎన్నిక సమయంలో హజ్రత్ తల్హా మదీనాలో లేకుండిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ అభిప్రాయం మేరకు హజ్రత్ తల్హా ఆ సమయంలో మదీనాలో లేకుండిరి. అందుకే 5గురు అనుచరులు పాల్గొన్నారు. అయిన కూడ ఎలాంటి ఫలితము వెలువడలేదు. మంచిగా జరుగలేదు.. వారిట్లనిరి: 5గురు సభ్యులు ఉన్నప్పటికి కూడ ఎలాంటి ఫలితము రాలేదు. పైగా చాలా సమయం వరకు చర్చలు జరిగాయి. ఆ తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా సలహా ఇచ్చారు. మంచిది ఎవరైన తమ పేరును వెనుకకు తీసుకోదలచినచో తీసుకోవచ్చునని ప్రకటించెను. ఆ ప్రకటనపై అందరు మైనంను ప్రదర్శించినప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ముందుగా తమ పేరు వెనుకకు తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ తమ పేరును వెనుకకు తీసుకున్నారు. ఆ తరువాత మరో ఇద్దరు అనుచరులు కూడ తమ పేర్లను వెనుకకు తీసుకున్నారు. హజ్రత్ అలీ మౌనంగానే ఉండిపోయారు. చివరికి వారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌తో తీర్మాణంలో నిష్పక్షపాతంగా వ్యవహరించెదను అని వాగ్దానం తీసుకున్నారు. వారు వాగ్దానం చేశారు. అప్పుడు మిగిలిన అధికారాలన్ని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కే అప్పగించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మూడు రోజుల వరకు మదీనాలోని ప్రతి ఇంటికి వెళ్ళారు. మీరు ఎవరిని ఖలీఫాగా స్వీకరిస్తారు అని స్త్రీ, పురుషుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అందరు హజ్రత్ ఉస్మాన్ గారి ఖిలాఫత్ తమకు ఆమోదయోగ్యమని అభిప్రాయాన్ని వెల్లడించారు. ఫలితముగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు కూడ హజ్రత్ ఉస్మాన్ గారినే బలపర్చినారు. అలా వారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

ఈ ఎన్నికకు చెందిన మరొక కథనము కూడ గలదు. కాని అది చాలా పెద్దగా ఉన్నది. దానిని కూడ ఇన్షా అల్లాహ్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి ప్రస్తావనలోనే వినిపించెదను. ఆ కథనము ప్రస్తవించవలసిన అవసరం ఉన్నచో దానిని ఇన్షా అల్లాహ్ వేరుగా వినిపించెదను. లేదా బహుశా ఆ పెద్ద కథనమును హజ్రత్ ఉస్మాన్ గారి ఖిలాఫత్ ప్రస్తావన విషయంలో వినిపించెదను. లేదా హజ్రత్ ఉమర్ గారి జీవిత ప్రస్తావన సందర్భములో వినిపించెదను. మొత్తానికి ఇన్ని కథనాలు ప్రస్తావించినప్పటికి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి జీవితాన్ని గూర్చి, వారి సత్కార్యములను గూర్చి, వారి జీవన శైలిని గూర్చి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించెను.

**జీవితాంకిత ప్రాముఖ్యత,**
**జామిఅ అహ్మదియ్యాలో విద్యాభ్యాస శుభములు**

(గత సంచికత తరువాత) మరల హుజూర్ ఇట్లనిరి. "ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు ఆలోచన వారికి బాల్యము నుండే కలిగేటట్టు శిక్షణ ఇవ్వుము. అల్లాహ్ ఈ విషయములను మనకు అప్పగించి పరీక్షించును, బహుకరించును కూడ". **(ఖుత్బా జుమా 17 అక్టోబర్ 2014)**

శ్రోతలారా! జీవితాంకిత ప్రాముఖ్యత విధితమే. దీని శుభములు అనంతమైనవి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు తెలిపెను.

إِنَّ الَّذِينَ قَالُوا رَبُّنَا اللهُ ثُمَّ اسْتَقَامُوا تَتَنَزَّلُ عَلَيْهِمُ الْمَلَائِكَةُ أَلَا تَخَافُوا وَلَا تَحْزَنُوا وَأَبْشِرُوا بِالْجَنَّةِ الَّتِي كُنتُمْ تُوعَدُونَ

**(హామీమ్ అస్సజ్దహ్:31)** అనగా నిశ్చయముగా మా ప్రభువు అల్లాహ్, అనుచు, నిలకడగా వుండు, వారిపై తరుచుగా దేవదూతలు ఇట్లనుచు అవతరింతురు. భయపడకుము. దుఃఖించకుము. ఈ స్వర్గము లభించినందులకు సంతోషించుము. దీని వాగ్దానము మీతో చేయబడుచున్నది.

శ్రోతలారా! సయ్యదా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణి 'నీవు నా వాడైనచో ప్రపంచమంతా నీదే' ఈ సూక్తి భావనమును స్పష్టముగా వివరించును. అనగా మొత్తం ప్రపంచ పోషకునికి మానవుడు తమ జీవితమును సమర్పించినప్పుడు అల్లాహ్ అతని కొరకు మొత్తం ప్రపంచమును ధారపోయును. అతడు దైవ అనుగ్రహములు, కరుణలు, శుభములకు వారసుడగును. నిజమైన సంఘటనల ప్రపంచములో దిగి ప్రచార మైదానములో దైవ సహాయముల విశ్వాసభరిత కాంతులను తిలకించుటకు వెళ్లెదము రమ్ము.

జీవితాంకితుల విజయము అల్లాహ్ అనుగ్రహముపై ఆధారపడడమే కాక అసాధారణ రీతిలో వారి ప్రార్థనపై కూడ ఆధారపడి యుండును. అల్లాహ్ వారి ప్రార్థనలను ప్రత్యేకముగా ఆమోదించును. ఒక్కో సారి జీవితాంకితుని జీవితమునకు సంబంధించిన ప్రార్థనల ఆమోదముతో ఇతరుల విశ్వాసమును దృఢపరచును. మరోసారి జీవితాంకితుల ప్రార్థనలను ఇతరుల కొరకు ఆమోదించి వారి మార్గదర్శనమునకు కారణమగును.

మౌలానా నజీర్ అహ్మద్ ముబష్షిర్ గారు ఘానాలో యుండగా వ్యతిరేకులు ఇమామ్ మహ్దీ అవతరించినచో భూకంపము సంభవించవలెనని వాదించిరి. వాస్తవానికి సత్య నిరూపణకు ఇది ప్రమాణము కాదు. ఇటువంటి భవిష్యవాణి కూడ లేకుండెను. కాని వారు ఓ అల్లాహ్ నీవు శక్తిమంతుడవు! నీ శక్తి చిహ్నమును చూపుమని నిరాడంబరతతో కోరిరి. దైవ మహిమ చూడండి! కొన్ని రోజులలోనే మొత్తం ఘానా భూభాగము భూకంపముతో కంపించెను. తద్వారా ఈ విషయము అనేకుల మార్గదర్శనము కొరకు ఉపయోగపడెను.

శ్రోతలారా! జీవితాంకిత ప్రచారకులు అనుక్షణం పూర్తిగా అల్లాహ్ రక్షణలో యుందురు. స్వయముగా అల్లాహ్ వారిని ప్రత్యేకముగా రక్షించును. ఇక్కడ నాకు హజ్రత్ మౌలానా రహ్మత్ అలి ఇండోనేషియా ప్రచారకుల సంఘటన గుర్తుకొచ్చెను. ఒక సారి అనుకోకుండా వారి వీధిలో అగ్ని వ్యాపించెను. ఇరుగు పొరుగులో నున్న గృహములను బూడిద చేయుచు వారి నివాసమునకు సమీపములో చేరెను. తుదకు అగ్ని రవ్వలు వారి నివాసముపై పడసాగెను. ఈ సున్నితమైన విషయమును చూసి మీరు వెంటనే గృహమును వదిలి వెళ్లమని ప్రజలు పట్టుబట్టిరి. కాని 'ఇన్షాఅల్లాహ్! ఈ అగ్ని మమ్ములను ఏమి చేయలేదు. ఈ గృహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సేవకుని, దైవ మార్గములో పని చేయుచున్న వీరుని నివాసము, అగ్ని మా బానిసయే కాదు మా బానిసల బానిస అని హుజూర్‌కు అల్లాహ్ దైవవాణి అందించెను." అని వారు పూర్తి నమ్మకము, నిదానముగా చెప్పిరి. హజ్రత్ మౌలానా రహ్మత్ అలి గారింకా మాట్లాడుచుండగానే అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకొనెను. కుండపోత వర్షము కురవడం మొదలయ్యెను. అది క్షణాల్లోనే అగ్నిని పూర్తిగా చల్లార్చినది.

జీవితాంకితుడు నమ్మకము, విశ్వాసముతో కూడిన గట్టి

పర్వతముపై నిలుచును, ప్రపంచ శక్తులు దానికి తాకి ముక్కలు ముక్కలగునని మనకు ఈ సంఘటన ద్వారా తెలియును.

శ్రోతలారా! జీవితము అంకితము చేసినచో ఆహార కొరత ఏర్పడునని కొందరు అవివేకులందురు. విశ్వాస బలహీనత వలన ఇటువంటి ఆలోచన హృదయములో కలుగును. ఎందుకనగా అల్లాహ్ ఆహారము నొసంగువాడు. తనకు అంకితమైన వానిని ఎన్నడు వీడడు. వారి ఆహారము నొసంగడమే కాక వారి సంతానము, వారి బంధు మిత్రులను కూడ బహుమానములతో సత్కరించును.

తిర్మిజి షరీఫ్‌లో ఒక హదీసు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఇద్దరు సోదరులుండిరి. ఒక సోదరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విద్య, విజ్ఞానము పొందుటకు వచ్చేవాడు. రెండవ సోదరుడు సంపాదించేవాడు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద సోదరుడు (ఇతడు సంపాదనలో నాకు సహకరించడం లేదని) తన సోదరుని గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతని శుభము వల్లనే నీకు ఆహారము లభించుచున్నది కావచ్చు. **(తిర్మిజి హదీస్ సంఖ్య 2448)**

ఈ విషయములో ఖాలిదె అహ్మదియ్యత్ అబుల్‌అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

"ఇంట్లో అన్నదమ్ములము, అక్కా చెల్లెల్లము విద్యావసరాల కొరకు వారి వద్దకు పోయేవారము. వారు తమ జేబులో చేయ్యి పెట్టేవారు. నగదున్నచో వెంటనే ఇచ్చేవారు. చాలా సార్లు నగదు వుండేది కాదు. కనుక లేనిచో రేపు తీసుకోగలరని చెప్పేవారు. మా తండ్రి జీవితాంకితులు. ప్రపంచపరంగా ధనికులు కాకుండిరి. తెల్లారి మేము వెళ్లగా అటులనే జేబులో చేయ్యి పెట్టి మాకు కావలసిన నగదు సంతోషముతో మాకిచ్చేవారు. అబ్బాజాన్ వద్ద ఏదో డబ్బుల యంత్రముంది. రాత్రి దానిని నడిపి డబ్బులు తయారు చేసి ఉదయం మాకిస్తారని మేము ఆలోచించే వారము. పరస్పరము చెప్పుకునే వారము కూడ. ఇటువంటి బాహ్య యంత్రము వారి వద్ద లేకుండెనను విషయము విధితమే. కాని రాత్రి చీకటిలో వీచే ప్రార్థన, దృఢ నమ్మక యంత్రము తప్పక వారి వద్ద నుండెను. ఇదే అన్నిటి కంటే వారి అధిక విలువైన యంత్రము".

**(రిసాలా ఖిష్మాత్ సెప్టెంబర్ 2014 సంపుటి 33 పుట 9)**

తన జీవితమును అంకితము చేసి, ధార్మిక విద్యనభ్యసించి, ఇస్లాం పతాకమును ఎగురవేయుచు ప్రచారము వంటి పవిత్ర మార్గములో నడుచునో అతని జీవితములోని ప్రతి క్షణం అల్లాహ్ తాజా సజీవ సహాయ చిహ్నములను వీక్షించునని నేను ఉదాహరణగా మీముందుంచిన సంఘటనలు స్పష్టము చేయును.

అల్లాహ్ కొరకు తమ జీవితమును అంకితము చేయువారికి لَهُمُ الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا వాగ్దానము మేరకు ప్రాపంచిక సత్కారములతో కూడ సన్మానించును. ఈ విషయములో గౌ అబ్దుల్ వహాబ్ ఆదమ్ మిష్నరి ఇన్చార్జి ఘానాకు లభించిన ప్రాపంచిక సత్కారములను హుజూరె అన్వర్ తమ ఖుత్బాలో ప్రస్తావించిరి. వారికి అమెరికా Inter Religous and International Federation for Peace తరపున Ambassador for Peace సత్కారము లభించెను. ఘానా ప్రభుత్వము తరపున Companion of the order of the Volta తో సన్మానించబడిరి. University of Cape Coast తరపున గౌరవ డాక్టరేట్ PhD పట్టా లభించెను.

వీరి సన్మానములను ప్రస్తావించిన తర్వాత హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"సదుద్దేశముతో అంకితము చేసినందుకు ఈ శుభములు అనగా ధార్మిక సేవతో పాటు అల్లాహ్ వారికి ప్రాపంచిక సన్మానములు కూడ లభించినవి. అంకితము చేయనిచో ఏ పనిలో యుందురో తెలియదు. వహాబ్ గారెవరో ఎవరికి తెలిసేది కాదు". **(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

జీవితాంకితులు స్వయముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అహ్మదియ్య ఖిలాఫత్ సత్యమునకు నిదర్శనము. జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం పొందిన ప్రచారకుల గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ధర్మము నేర్చుకొనుటకు సంస్థ కేంద్రములో వచ్చుట, పూర్తి సమ్మతముతో ధర్మమును నేర్చుకొనుట, తమ జీవితములను ధర్మము కొరకు అంకితము చేయుట, అనంతరం పూర్తి విశ్వసనీయతతో తమ అంకితమును నిర్వర్తించుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిషన్‌ను పూర్తి చేయుటకు ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధమగుట ఖిలాఫతె అహ్మదియ్య సత్యమునకు నిదర్శనము".

**(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

శ్రోతలారా! నేటి కాలములో జీవితాంకితమును మించి మరొక విషయము లేదు. అల్లాహ్ వాగ్దానములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ప్రకారము ఇస్లాం, అహ్మదియ్య సంస్థ తప్పక విజయము సాధించును. ఇది మన కొరకు తీర్మానించబడినది. ఆ స్పష్టమైన విజయ దినము మన ముందు ప్రకాశించుటకు గతము కంటే ఎక్కువ మన జీవితములను, మన పిల్లల జీవితములను అల్లాహ్ సన్నిధిలో అంకితము చేయు అవసరము గలదు. గతము కంటే అధిక ఆత్మోత్తేజముతో పనిచేయవలెను. ఆమీన్.

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉత్తేజభరిత ఉపదేశముతో నేను మీతో సెలవు తీసుకుంటాను. తమ సంస్థను ఉపదేశించుచు వారిట్లనిరి.

"నా సంస్థకు ఆదేశమిచ్చుచు ఈ విషయమును తెలుపుట నా కర్తవ్యమని నేను భావించుచున్నాను. దీనిని వినుట లేక వినకపోవుట ప్రతి ఒక్కరి ఇష్టము. మోక్షము కోరువాడు, పవిత్ర జీవితము, శాశ్వత జీవితమును కోరువాడు అల్లాహ్ కొరకు తన జీవితమును అంకితము చేయవలెను. నా జీవితము, నా మరణము, నా త్యాగములు, నా ప్రార్థనలు సర్వం అల్లాహ్ కొరకే అను స్థాయికి ప్రతి ఒక్కరు ఎదుగవలెను. హజ్రత్ ఇబ్రాహీమ్ వలె అతని ఆత్మ ప్రకటించవలెను. (أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِيْنَ) మానవుడు దేవునిలో లీనము కానంత వరకు, దేవునిలో మరణించనంత వరకు నూతన జీవితము పొందలేడు. దేవుని కొరకు జీవితమును అంకితము చేయుటయే నా జీవిత ముఖ్య ఉద్దేశముగా నేను భావించుచున్నట్లు మీరు చూచెదరు. నా ఈ కార్యమును మీలో ఎంత మంది ఇష్టపడుచు, దేవుని కొరకు జీవితమును అంకితము చేయు కోరిక గల వారున్నారో మీరు గమనించవలెను".

**(అల్‌హకమ్ సంపుటి 4 నం.21 తేది 31 ఆగస్టు 1900 పుట 4)**


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ـ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ـ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ـ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

ముసుగు ధరించుట గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌ॥ ఖలీఫాల ఉదేశములు

గౌ॥ సభాధ్యక్షురాలు, గౌ॥ శ్రోతలారా!

ఇస్లాం ధర్మము నిజమైన స్వభావమునకు దర్పణం. ఇది మానవ స్వభావిక ధర్మము. సమాజములో స్త్రీ, పురుషులిరువురి హక్కులను అంగీకరించెను. వాస్తవానికి ఇస్లాం కంటే పూర్వము స్త్రీని నీచమైన ఉనికిగా భావించబడెను. ఆమె వ్యక్తిత్వాని అన్ని రకాల కాలరాసినారు. దీనితో పోల్చగా నేటి విప్లవాత్మక, అభివృద్ధి చెందిన యుగంలో స్త్రీ జాతి పట్ల దిగజారుడుతనం జరుగుచున్నది. స్త్రీ నిజమైన స్వభావామునకు విరుద్ధమైన రీతిలో ఆమె స్వతంత్రతను బలపరచుచున్నారు. స్త్రీ స్వతంత్రత అనగా స్త్రీ ఏ కోణంలో కూడ పురుషుల కంటే తక్కువ కాదు, ప్రతి మైదానములో పురుషులను ఢీకొట్టును, అన్ని రకాలుగా సమాన స్థాయి కలిగియున్నదని భావించుట ఆచరణపరంగా సమంజసము కాదు. నిజమైన సృష్టికర్త స్త్రీ పురుషుల శరీరమును ఎలా పుట్టించినాడనగా ఫలితముగా పురుషుడు స్త్రీ కంటే దృఢమైన, గట్టి శరీరము కలిగియుండును. కాని స్త్రీ సున్నితమైన శరీరము, సున్నితమైన భావాలతో పుట్టించబడినది. శారీరక పుట్టుకలో గల ఈ తేడా వలన సహజంగానే ఇరువురి కార్యాచరణ కూడ విభిన్నమగును. ఇందుకే కర్మాగారములో, వ్యాపారములో, సైన్యములో ఇంకా ఇతర కష్టము, శ్రమతో కూడిన పనులలో మీకు పురుషులే కనిపంతురు. కాని కుటుంబ ఏర్పాట్లు, పిల్లల పోషణ, వారి బోధన, సంస్కరణలో మీకు స్త్రీలు కనిపింతురు. ఈ తేడాను పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. وَمَا خَلَقَ الذَّكَرَ وَالْأُنثَىٰ ـ إِنَّ سَعْيَكُمْ لَشَتَّىٰ ـ (అల్లైల్:4,5) అనగా అతడు పుట్టించిన ఆడ, మగది. మీ ప్రయత్నములు, కర్మలు నిశ్చయముగా వేరు వేరుగా యున్నవి. నిజమైన సృష్టికర్త స్త్రీ, పురుషుల సామర్థ్యములను బట్టి వారి కార్యాచరణను కేటాయించెను. అందుకు విరుద్ధముగా నడుచుట సహజ స్వభావమును అణగదొక్కుటయే అగును.

గౌ॥ శ్రోతలారా! ఉపన్యాస ఆరంభములో నేను పఠించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల అనువాదమిట్లు గలదు. అనగా "తమ దృష్టిని క్రిందికి పెట్టమని, తమ గుప్తాంగములను కాపాడవలెనని విశ్వాసులకు చెప్పి వేయుము. వారి కొరకు ఈ విషయము చాలా పవిత్రతకు కారణము. వారు చేయునదంతయు అల్లాహ్ నిశ్చయముగా సదా ఎరుగును.

విశ్వాస స్త్రీతో ఇట్లనుము. "తమ దృష్టిని క్రిందికి పెట్టుము. తమ గుప్తాంగములను కాపాడుము. తన అలంకరణను స్వయముగా వ్యక్తమగునది తప్ప వ్యక్తపరచకుము. తమ మెడలలో పరకిణులు వేసుకొనుము. తన అలంకరణను తమ భర్తల కొరకు గాని, తమ తండ్రులకు గాని, తమ భర్తల తండ్రులు గాని, తమ కుమారులకు గాని, తమ సోదరులు గాని, తమ సోదరుల కుమారులు గాని, తమ సోదరీల కుమారులు గాని, తమ స్త్రీలు గాని, తన అధీనములోనున్న శారీరక అవసరము లేని సేవకులు గాని, స్త్రీల గుప్తాంగముల జ్ఞానము లేని బాలురు గాని, వీరికి తప్ప వ్యక్తపరచుము. వారు (స్త్రీలు) తమ అలంకరణలో నుండి దాచి పెట్టునది బహిర్గతమగునట్లు తమ పాదములు (భూమిపై) మోపరాదు. ఓ విశ్వాసులారా! మీరు విజయులగుటకు మీరందరికందరు అల్లాహ్ వైపు క్షమాపణ కోరుచు మోకరిల్లుము.

గౌ॥ శ్రోతలారా! పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్లాహ్ ఏడు వందల ఆజ్ఞలలో ముసుగు ధరించుట కూడ ఒక ముఖ్యమైన ఆజ్ఞయే. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ పవిత్ర సూక్తులలో అల్లాహ్ తఆలా ఒక వైపు విశ్వాస పురుషులను చూపు క్రింద వుంచుకోవాలని ఆజ్ఞాపించినట్లే తమ చూపును క్రింద వుంచుకోవాలని, తమ గుప్తాంగములను రక్షించుకోవాలని స్త్రీలను కూడ ఆదేశించెను. స్వయముగా వ్యక్తమగు అందమును మాత్రమే వ్యక్తపరచు అనుమతి గలదు. ఉదా॥ ఎత్తు, శరీర దారుఢ్యము, బక్కతనము, చేతులు, కాళ్లు మొ॥. అనంతరం ముహ్‌రిమ్ (వివాహానికి అర్హులు కాని బంధువుల) వివరములు తెలుపబడెను. వారితో తెర చాటున యుండవలసిన అవసరం లేదు. ఇతరులందరితో తెర చాటున యుండుట తప్పనిసరి చేసెను. ఎందుకనగా స్త్రీ పురుషుల చూపులు కలిసినప్పుడే దుష్టత్వము ఏర్పడును. అందుకే స్త్రీ పురుషులు విచ్చలవిడిగా కలిసి తిరగకూడదని అల్లాహ్ తఆలా నివారించెను. ఇరువురి సమావేశములు విడి విడిగా యుండవలెను. తద్వారా సంపూర్ణ శాంతి, పవిత్ర సమాజము ఏర్పడవచ్చును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ సూక్తుల విశ్లేషణలో సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"విశ్వాస స్త్రీలతో ఇట్లనుము. వారు కూడ తమ కనులను పర పురుషులను చూడకుండా యుండునట్లు చేసుకొనుము. తమ చెవులను కూడ పరాయులతో రక్షించుకొనుము. అనగా వారి అసభ్య మాటలను వినకుము. తమ శరీరమునకు ముసుగు ధరించుము. తమ అందమైన అవయవాలను పరాయులకు చూపకుము. తమ చున్నీలను ఛాతిని కప్పే విధముగా తమ తలలపై తీసుకొనుము. అనగా ఛాతి, చెవులు, తల, భుజాలన్ని చున్నీ ముసుగులో రావలెను. నాట్యమాడేవారి వలె తమ పాదములను భూమిపై కొట్టకుము. దుర్మార్గము నుండి రక్షించు ప్రణాళిక ఇది"

(ఇస్లామి ఉసూల్ కి ఫిలాసఫీ-రూహాని ఖజాయిన్ సంపుటి 10 పుట 341,342)

వారు అలైహిస్సలాం మల ఇట్లనిరి.

"ఒకరు మరొకరిని చూడనప్పుడు సురక్షితముగా యుందురు. కనుక తమ చూపులను క్రింద వుంచుకొమ్మని స్త్రీ పురుషులను పవిత్ర ఖుర్ఆన్ ఆదేశించును. అసభ్యకర ఆలోచనను కలిగించు ఏకైక విషయము చూపే". (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 297)

మరో సందర్భమున వారు అలైహిస్సలాం ఇట్లనిరి.

"పర పురుషులతో తమను తాము రక్షించుకోవలెను. భర్త, వివాహము నిషేధించబడిన పురుషులు తప్ప మిగతా పురుషులందరితో ముసుగు ధరించుట తప్పనిసరి. పరాయ పురుషులతో ముసుగు ధరించని స్త్రీల వెంట షైతాన్ యుండును. అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశమును ఎదురించు వారు అతిగా ధిక్కరించబడిన షైతాన్ సోదరీమణులు. సోదరులు. ఎందుకనగా వారు అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను విడిచి తమ దయామయుడైన పోషకునితో జగడమాడదలచిరి". (మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1 పుట 769)

శ్రోతలారా! ఇంటి నుండి బయటికెళ్లినప్పుడు చున్నీలను తల నుండి ఛాతి వరకు కప్పుకొనే ఆదేశము ప్రవిత్ర ఖుర్ఆన్‌లోని అహ్జాబ్ అధ్యాయములో ఇట్లు గలదు. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

(అహ్జాబ్:60) అనగా ఓ సందేశహరుడా! నీవు తమ భార్యలు, తన కూతుళ్లు విశ్వాస స్త్రీలతో వారు తమ దుప్పట్లను తమపై వేసుకొనుమని చెప్పుము. ఇది వారు గుర్తించబడి, వారికి కష్టము కలిగించక యుండుటకు సాధ్యమగును. అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

ఈ సూక్తిలో జలాబీబ్ అనగా దుప్పట్లు వేసుకొను ఆదేశము గలదు. దీని అర్థమేనగా అందమైన దుస్తులపైన కప్పుకొనుటకు ధరించే దుప్పటి లేదా కోట్ అనబడును. ఇంటి నుండి బయటికి వెళ్లినప్పుడు ధరించే ముసుగులో శరీరముతో పాటు ఇస్లాం మూడు అవయవములను కప్పుకొనుట అనివార్యము చేసెను. తల, ఛాతి, ముఖమును కప్పుకొనుట. ముఖము ఇస్లాం ముసుగులో లేదని అవివేకముగా కొందరంటారు. కాని

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 23 JUL 2020 Issue No. 30.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అన్నిటికంటే అందమైనది ముఖమే. అందుకే ముఖముపై ముసుగు ధరించాలని ఇస్లాం ఆదేశించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణులు, స్త్రీ అనుచరులు ఈ ఆదేశమును అర్థము చేసుకొని, దానిని పాటించి, ప్రతి కాలములో ఆచరించదగ్గ గొప్ప గొప్ప ఉదాహరణలను స్థాపించినారు.

ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో ఒక హదీసిట్లు గలదు. ఒక వివాహ సంబంధము గురించి అమ్మాయి ఎలా యున్నదో చూచి రావాలని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరురాలైన ఉమ్మె సలీమ్ రజి ను పంపిరి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 231)

ఇదే విధముగా మరో హదీసులో ఇట్లు గలదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సఫ్యా నామము గల తన భార్యతో సాయంత్రము వీధిలో వెళ్లుచుండిరి. ఒక వ్యక్తిని ముందు నుండి వచ్చుచుండగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం చూచిరి. నా వెంట పర స్త్రీ యున్నట్లు అతని హృదయములో ఆలోచన కలిగినట్లు వారికి అనుమానము కలిగెను. కనుక తన భార్య ముఖముపై నుండి ముసుగు తొలగించి చూడుము ఈమె సఫ్యా అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 285)

బుఖారిలోని మరో హదీస్ కూడ ముసుగు గురించే గలదు. ఈ హదీసులో ప్రస్తావించబడిన సంఘటన ముసుగు ఆదేశములు అవతరించిన తరువాతవి. హజ్రత్ ఆయిషా రజి ఈ హదీస్ తెలిపిరి.

బనూముస్తలఖ్ ఆగడాలను నివారించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరిరి. హజ్రత్ ఆయిషా రజి వారి వెంట యుండిరి. ప్రయాణము నుండి తిరిగి వచ్చుచుండగా ఒక చోట రాత్రి విశ్రాంతి కొరకు విడిది చేసిరి. నేను మలమూత్రముల కొరకు ఒక వైపు పోయియుంటిని. తిరిగి రాగా నా మెడ గొలుసు లేకుండెను. నా గొలుసు పడిపోయినట్లు భావించి నేను తిరిగి అటువైపే పోయినాను. ఇంతలోనే బయలు దేరాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ప్రజలు హజ్రత్ ఆయిషా రజి ఖాళీ పల్లకి తీసుకొని ఒంటెపై పెట్టిరి. ఆ కాలములో హజ్రత్ ఆయిషా రజి వయసులో చిన్నగా, బక్కగా యుండిరి. పల్లకి ఖాళీగా యున్నదని పల్లకి ఎత్తుకునేవారికి తెలియ లేదు. బృందము బయలు దేరినది. హజ్రత్ ఆయిషా రజి వెనుక యుండిపోయిరి. హజ్రత్ ఆయిషా రజి ఇట్లు తెలిపిరి. బృందము బయలు దేరిన విషయము తెలుసుకొని నేను తీవ్ర ఆందోళనకు గురైనాను. ఎందుకనగా నేను వెనుక యుండిపోయాననే విషయము తెలియగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి ఇక్కడికే వచ్చుదురు. కనుక ఇక్కడి నుండి నేను బయలు దేరడం మంచిది కాదని నేను భావించినాను. అందుకే నేను అక్కడే కూర్చొని యున్నాను. ఇంతలోనే నాకు నిద్ర వచ్చినది. ఉదయం అగుచుండగా ఒక అనుచరుడు సఫ్వాన్ బిన్ ముఅత్తల్ రజి అక్కడికి చేరుకొనిరి. .... ఒంటరిగా పడుకొని యున్నట్లు సఫ్వాన్ నన్ను చూడగానే వెంటనే గుర్తు పట్టిరి. ఎందుకనగా ముసుగు ఆదేశములు అవతరించక ముందే వారు నన్ను చూచియుండిరి. వారి పిలుపుతో నేను లేచినాను. తక్షణమే నా ముఖమును దుప్పటితో కప్పుకొన్నాను. నన్ను వారు తన ఒంటెపై కూర్చోబెట్టి, తాను స్వయముగా నడిచి బృందము వరకు చేర్చెను. (బుఖారి కితాబుష్షహాదాత్)

ముఖము ఇస్లామీయ ముసుగులో భాగమేనని ఈ హదీసులతో స్పష్టముగా తెలియుచున్నది. ముఖమును దాచుకోవాలని ఇస్లాం ఆదేశించనిచో పవిత్ర భార్యలు ముఖమును ఎందుకు దాచుకునేవారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. "ముఖమును దాచు ఆదేశము ఇస్లాంలో లేదనే వారిని మేమిట్లు అడుగుతాము. పవిత్ర ఖుర్‌ఆన్ సౌందర్యమును దాచుకొమ్మని అనును. అన్నిటి కంటే సుందరమైనది ముఖమే. ముఖమును దాచు ఆదేశము లేనిచో ఏ సౌందర్యమైన దానిని దాచుకొను ఆదేశము గలదు ? ఆరోగ్యము చెడిపోకుండా ముఖమును దాచుకొను విషయమును మేము అంగీకరిస్తాము. ఉదా॥ పల్చటి వస్త్రము వేసుకొనుట లేదా అరబ్ స్త్రీల వలె ముసుగు కప్పుకొనుట. అందులో కనులు, ముక్కు పై భాగము బయట యుండును. కాని ముఖమును ముసుగు నుండి బయటికి తీయలేము".

(తఫ్సీరె కబీర్ సంపుటి 8 పుట 301)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఈ రోజులలో మన దేశములలో కొనసాగుచున్న ముసుగు కంటే చున్నీ గల ముసుగు సురక్షితమైనది. ఏది ఏమైనప్పటికి ధార్మిక ఆదేశములను పాటించుటకు (ముఖమును కప్పుకొనుటకు) ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. ఎక్కడైనా లోపమున్నచో దానిని దూరము చేసుకొనుము".

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

### ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz